www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -340 మంగళవారం17 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts

## రైజింగ్ తెలంగాణకి

# రోడ్ మ్యాప్



- ప్రపంచానికే ఆదర్శంగా తెలంగాణను నిర్మిస్తాం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- సమ్మిళిత వృద్ధి సాధించేందుకు ముందుకు సాగుతాం
- 67,763 ఉద్యోగాల భర్తీ
- ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబాలకు నగదు రహిత వైద్యం
- ఉభయసభలనుద్దేశించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా
- ప్రతిపక్ష నేత కేసీఆర్ గైర్హాజరు
- వందేమాతరం గీతాలాపన సమయంలో ఎంఐఎం వాకౌట్
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు షురూ



**హైదరాబాద్ మార్చి 16 ప్రజావినికిడి**

తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి స్పష్టమైన రూట్‌మ్యాప్‌తో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా అన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థికాభివృద్ధి 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అహరహం కృషి చేస్తున్నామన్నారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలనుద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా




ప్రసంగించారు. ప్రారంభంతో పాటు ముగింపు లోనూ తెలుగులో ఆయన మాట్లాడారు. ప్రసంగం మధ్యలో కొన్నిసార్లు తడబడ్డారు.
తెలుగు, హిందీ, ఇంగ్లీష్ త్రిభాషలో ఆయన ప్రసంగం సాగింది. కొన్ని పదాలను స్పష్టంగా పలకకపోవడంతో సభ్యులకు అర్థంకాక కొంత ఇబ్బంది పడ్డారు. ప్రస్తుత బడ్జెట్ కేవలం ఆర్థిక కేటాయింపుల గురించి మాత్రమే కాకుండా, బలమైన, స్థిరమైన రాష్ట్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం తెచ్చే ప్రతి పథకం, విధానం, కార్యాచరణలో ప్రజల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక సమానత్వం పాటించడమే ప్రజాపాలనకు**మిగతా 2లో...**

# ట్రంప్‌కు షాక్

- హార్ముజ్‌కు రక్షణ నౌకలను పంపబోమన్న మిత్రదేశాలు
- కాల్పుల విరమణను కోరలేదు -ఎన్నిరోజులైనా పోరాడుతాం: ఇరాన్
- దుబాయి ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఇరాన్ డ్రోన్ దాడి
- ఇజ్రాయిల్ నగరాలు, గల్ఫ్‌పై టెహ్రాన్ దాడులు ముమ్మరం
- జనావాసాలపై అమెరికా ఇజ్రాయిల్ దళాల బాంబుల వర్షం

**మార్చి 16 ప్రజావినికిడి**

దాడులు, ప్రతి దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడికిపోతోంది. యుద్ధం మూడో వారంలోకి ప్రవేశించినా ఇజ్రాయిల్-అమెరికా సేనలు కానీ, ఇరాన్ దళాలు కానీ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇరాన్ డ్రోన్ దాడిలో దుబాయ్ విమానాశ్రయం సమీపంలో సోమవారం మంటలు చెలరేగాయి. విమానాశ్రయం సమీపంలో ఉన్న ఇంధన ట్యాంకుపై డ్రోన్ పడడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో అత్యవసర బృందాలు రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టాయి. ముందు జాగ్రత్త చర్యగా విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.
**మిగతా 2లో...**






# 100 శాతం స్టాక్

- దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు: కేంద్ర ప్రభుత్వం ప్రకటన
- అన్ని రాష్ట్రాలలో ఎల్పీజీ స్టాక్ ఉందన్న కేంద్ర ప్రభుత్వం
- గృహ వినియోగదారుల కోసం 100 శాతం స్టాక్ ఉందన్న కేంద్రం
- హార్ముజ్ జలసంధి వద్ద భారత నౌకలు క్షేమంగా ఉన్నాయని వెల్లడి
- ఎల్పీజీ క్యారియర్ నౌక శివాలిక్ సాయంత్రం భారత్ చేరుకుంటుందని వెల్లడి

2లో.



2లో.

## బెంగాల్ పాలనాయంత్రాంగంపై

# ఈసీ పూర్తి పట్టు

- యాక్టింగ్ డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌పై ఈసీ వేటు
- కొత్త డీజీపీగా సిద్ధ్ నాథ్ గుప్తా, కమిషనర్‌గా అజయ్ కుమార్ నంద్ నియామకం
- ప్రధాన కార్యదర్శి, హోం సెక్రటరీల బదిలీల తర్వాత పోలీసు శాఖలో ప్రక్షాళన
- శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికల కోసమే ఈ చర్యలని వెల్లడి
- ఏప్రిల్ 23, 29 తేదీల్లో బెంగాల్‌లో రెండు దశల పోలింగ్

## ఆరు గ్యారెంటీలపై

# అసెంబ్లీలో నిలదీస్తాం

గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి



2లో.

## ఆస్కార్ ఉత్తమ చిత్రం 'ఒన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్'

ఉత్తమ నటుడు : మైఖేల్ బి జోర్డాన్, ఉత్తమ నటి : జెస్సీ బక్లీ, ఉత్తమ దర్శకుడు : పాల్ థామస్ అండర్సన్



**లాస్ ఏంజెల్స్ మార్చి 16 ప్రజావినికిడి**

లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా 98వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. యావత్ సినీ ప్రపంచం ఎంతో ఆస్తకిగా ఎదురు చూసిన ఈ ఆస్కార్ అవార్డుల్లో 'వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్' సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడితోపాటు మరో 4 అవార్డులను దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించింది.'సిన్నర్స్' చిత్రంలోని నటనకు గాను ఉత్తమ నటుడిగా మైఖేల్ బి జోర్డాన్, 'హామ్నెట్' చిత్రంలోని నటనకు గాను జెస్సీ బక్లీ ఉత్తమ నటిగా**మిగతా 2లో...**

## అమరజీవి త్యాగం

# నేటి తరానికి స్ఫూర్తి

అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ

- పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర
- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు
- తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం
- అమరజీవి పొట్టి శ్రీరాములు
- నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్



2లో.

## సిధారెడ్డికి కేంద్ర సాహిత్య

# అకాడమీ అవార్డు...

- తెలంగాణ కవి సిధారెడ్డికి జాతీయ పురస్కారం
- 'అనిమేష' అనే దీర్ఘ కవితా సంపుటికి దక్కిన గౌరవం
- కరోనా సమయంలో మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులను చూపించారని కేసీఆర్ ప్రశంస



2లో.

# 100 శాతం స్టాక్

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు: కేంద్ర ప్రభుత్వం ప్రకటన

**మార్చి 16 ప్రజావినికిడి**

వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది.

పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది.

పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ద

## బెంగాల్ పాలనాయంత్రాంగంపై ఈసీ పూర్తి పట్టు

**మార్చి 16 ప్రజావినికిడి**

పశ్చిమ బెంగాల్‌లో స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం సెక్రటరీలను బదిలీ చేసిన మరుసటి రోజే, పోలీసు శాఖలోనూ భారీ మార్పులు చేసింది. రాష్ట్ర యాక్టింగ్ డీజీపీ పీయూష్ పాండే, కోల్‌కతా పోలీస్ కమిషనర్ సుప్రతిమ్ సర్కార్‌లను తక్షణమే ఆ పదవుల నుంచి తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.నూతన డీజీపీగా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సిద్ధ్ నాథ్ గుప్తాను, కోల్‌కతా నూతన పోలీస్ కమిషనర్‌గా 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అజయ్ కుమార్ నంద్‌ను ఈసీ నియమించింది. వీరితో పాటు లా అండ్ ఆర్డర్ డీజీగా ఉన్న వినీత్ కుమార్ గోయల్‌ను కూడా తొలగించి, ఆయన స్థానంలో 1995 బ్యాచ్ అధికారి అజయ్ ముకుద్ రానడేను అదనపు డీజీగా (లా అండ్ ఆర్డర్) నియమించారు. మరోవైపు, 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి నటరాజన్ రమేశ్ బాబును డైరెక్టర్ జనరల్ ఆఫ్ కరెక్షనల్ సర్వీసెస్‌గా పోస్టింగ్ ఇచ్చారు.బెంగాల్‌లో ఎన్నికలను హింసారహితంగా నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం జనవరి 30న నియమితులైన పాండే, సర్కార్‌లను రెండు నెలలు కూడా గడవకముందే మార్చడం గమనార్హం. ఆదివారం రాత్రి చీఫ్ సెక్రటరీ నందినీ చక్రవర్తి, హోం సెక్రటరీ జగదీశ్ ప్రసాద్ మీనాలను కూడా ఈసీ బదిలీ చేసి, వారి స్థానంలో దుష్యంత్ నరియాల, సంఘమిత్ర ఘోష్‌లను నియమించింది.కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు.

# హోర్ముజ్‌కు రక్షణ నౌకలను పంపబోమన్న మిత్రదేశాలు

**మొదటిపేజీ తరువాయి**

కొన్ని విమానాలను దుబాయి ఎయిర్‌పోర్టు నుంచి అల్ మక్టమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి దారి మళ్లించారు. దుబాయి పౌర రక్షణ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. డ్రోన్ దాడి నేపథ్యంలో విమానాశ్రయ రోడ్డును, ఎయిర్‌పోర్ట్ టన్నెల్‌ను పోలీసులు మూసివేశారు. విమానాశ్రయ పరిసరాలపై డ్రోన్ దాడి జరగడం ఇది మొదటిసారి కాదని అధికారులు తెలిపారు.

**యూఏఈ చమురు వాణిజ్య హబ్‌పై**

దుబాయి విమానాశ్రయం ప్రాంతంలో దాడి జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని ఫుజైరా చమురు వాణిజ్య హబ్‌పై కూడా డ్రోన్ దాడి జరిగింది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ మంటలను అదుపు చేసేందుకు సహాయ సిబ్బంది ఎంతగానో శ్రమించాల్సి వచ్చింది. ఘటన తర్వాత చమురు లోడింగ్ కార్యకలాపాలను నిలిపివేశారు. ప్రపంచంలో ముడి చమురును, ఇంధనాలను నిల్వ చేసే అతి పెద్ద కేంద్రాలలో ఫుజైరా ఒకటి. ఇది యూఏఈకి చెందిన అబూధాబీ ముడి చమురు పైప్‌లైన్‌కు చివరన ఉంది.

హోర్ముజ్ జలసంధి ద్వారా కాకుండా ఇక్కడి నుంచి యూఏఈ ముడి చమురు సరఫరా అవుతుంటుంది. ఈ పైప్‌లైన్ ద్వారా రోజుకు ఒకటిన్నర మిలియన్ బ్యారల్స్ చమురును పంపవచ్చు. ఫుజైరా టెర్మినల్‌పై శనివారం కూడా దాడి జరిగింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం మొదలైనప్పటి నుంచి యూఏఈపై ఇరాన్ 1,800కు పైగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. గల్ఫ్ వ్యాప్తంగా ఉన్న అమెరికా ఆస్తులతో పాటు విమానాశ్రయాలు, ఓడరేవులు, చమురు కేంద్రాలు సహా పలు పౌర ప్రదేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే.



**ఇరాన్‌పై బాంబుల వర్షం**

మరోవైపు అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తూనే ఉన్నాయి. టెహ్రాన్, హమద్, ఇస్ఫహాన్, షిరాజ్, తబ్రిజ్ సహా పలు నగరాలు, పట్టణాలపై దాడులు జరుగుతున్నాయి. సెంట్రల్ టెహ్రాన్‌లో బాంబు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో గగనతల రక్షణ వ్యవస్థలను క్రియాశీలకం చేశారు. ఇరాన్‌లో వరుసగా 17వ రోజు కూడా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. కాగా హెజ్బొల్లా దళాలను లక్ష్యంగా చేసుకొని దక్షిణ లెబనాన్‌లోని జబల్ అల్-బటమ్‌పై వైమానిక దాడులు జరిగాయి.

హెజ్బొల్లాపై పరిమిత స్థాయిలో భూతల దాడులు కూడా ప్రారంభించామని ఇజ్రాయిల్ తెలిపింది. రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపై ఆదివారం రాత్రి విమాన దాడులు జరిగాయి. లెబనాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులలో ఇప్పటి వరకూ వంద మంది చిన్నారులు సహా 850 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని డ్రోన్ తయారీ కర్మాగారాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నామని, దీంతో ఆ దేశం యొక్క తయారీ సామర్థ్యం దెబ్బతిన్నదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. యుద్ధం మొదటి రోజు మరణించిన ఇరాన్ సుప్రీం నేత అలీ ఖమేనీ ఉపయోగించిన విమానాన్ని ధ్వంసం చేశామని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది.

ఇరాన్‌లో ప్రధాన పారిశ్రామిక, రవాణా కేంద్రంగా కొనసాగుతున్న ఛాబహార్ స్వేచ్ఛా వాణిజ్య మండలి సమీపంలోని సైనిక కేంద్రాలపై అమెరికా దళాలు వైమానిక దాడులు చేశాయి.

**హోర్ముజ్ రక్షణకు ట్రంప్ పిలుపు..**
**వస్తామంటూ చైనా షరతు**

ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హోర్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకురావాలని ట్రంప్ పలు దేశాలను కోరారు. ఈ విషయంపై చైనా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. హోర్ముజ్ రక్షణకు తాము ముందుకురావాలంటే.. పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఇరువర్గాలకు సూచించారు. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయన్నారు. ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లిన్ జియాన్ అమెరికాకు సూచించారు.

ప్రస్తుత ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈనెల చివర్లో ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నా యన్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచు కోవడంలో ఈ పర్యటన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదివారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో ట్రంప్ మాట్లాడుతూ.. హోర్ముజ్ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానిం చారు. ఆ జలసంధిని రక్షించేందుకు ముందుకురావాలని బీజింగ్‌కు పిలు పునిచ్చారు. ఆ దేశం ఇచ్చే సమాధానాన్ని బట్టి బీజింగ్ పర్యటనకు వెళ్లాలా, వాయిదా వేయాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

# రైజింగ్ తెలంగాణకి రోడ్ మ్యాప్

**మొదటిపేజీ తరువాయి**

గీటురాయిగా పాలనలో ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తున్నామన్నారు. 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించామని తెలిపారు. 2025-26లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లు కాగా, 10.7 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని అన్నారు.

దేశ జీడీపీలో తెలంగాణ వాటా 4.99 శాతమనీ, రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి చేరిందని వివరించారు. ద్రవోల్బణాన్ని 0.2 శాతానికి నియంత్రించామనీ, రాష్ట్రంలో ధరల స్థిరత్వం కొనసాగిందని చెప్పారు. నీటి పారుదల సదుపాయాలు మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకత పెంచామనీ, అన్నదాతలకు పెట్టుబడి సాయం అందిస్తూ, అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడంచెల వికేంద్రీకృత వ్యూహాన్నీ అనుసరిస్తున్నామన్నారు. 2031 నాటికి రాష్ట్రంలో పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందనీ, దానిలో భాగంగానే జీహెచ్ఎంసీని సైబరాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించామన్నారు.

కొత్తగా తెస్తున్న క్యూర్ చట్టంతో హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు,హైడ్రాను ఒకటే పాలనా పరిధిలోకి తీసుకొస్తామని చెప్పారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌తోపాటు, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని అన్నారు. కాలుష్యం నుంచి తప్పించేందుకు హిల్ట్ పాలసీని అమలు చేస్తున్నామన్నారు. రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకుపైగా ఆక్రమణలు, కబ్జాలకు గురైన చెరువు భూములు, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 55 కిలోమీటర్ల మూసీ రివర్ ఫ్రంట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్యలో 360 కిలోమీటర్ల ప్యూర్ (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ) ప్రాంతాన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించామనీ, ఇక్కడ పలు రకాల పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు.

ఈ పథకాన్ని మొత్తం రూ.22,500 కోట్ల అంచనా వ్యయమవుతుందనీ, ఇప్పటివరకు 3,24,536 ఇండ్లు మంజూరు చేయగా 2,62,449 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయనీ, వీటికోసం ఇప్పటివరకు రూ.5,073.84 కోట్లు విడుదల చేశామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.9,222 కోట్ల లబ్ధి చేకూర్చామనీ, రూ.500కే ఎల్పీజీ సబ్సిడీ సిలిండర్లు ఇస్తున్నామనీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం రూ.3,900 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 212 శాతం పెంచామని చెప్పారు. పాఠశాలల్లో రూ.706 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల పనులు చేపట్టామనీ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తున్నదని చెప్పారు.

వీటిలో 60 స్కూళ్ల నిర్మాణం, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చిందన్నారు. ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,903.44 కోట్లు సాయం తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిందని వివరించారు. మంచిరేవుల గ్రామంలో యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను స్థాపించామన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాతృమరణాల నిష్పత్తిని ఆరు కంటే తక్కువ, శిశు మరణాల నిష్పత్తిని ఏడు కంటే తక్కువ తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని గవర్నర్ అన్నారు.

వరంగల్ హెల్త్ సిటీ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్), నిమ్స్ విస్తరణ, కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం, 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను చేపట్టామని వివరించారు. ఈ ఏడాది చివరి నాటికి వీటి సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక', ప్రజావాణి, డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థ వంటి పలు అంశాలను గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. కులగణన, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, డ్రగ్స్ నివారణకు ఈగల్ ఏర్పాటు వంటి విషయాలు ప్రస్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 67,763 పోస్టులను భర్తీ చేసిందనీ, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా నగదు రహిత ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులు, సమ్మక్క సారలమ్మ జాతర, గద్దెల పునర్నిర్మాణం, ఎకో టెంపుల్ టూరిజం వంటి అనేక అంశాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**కేసీఆర్ గైర్హాజరు**

ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు గైర్హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగ సమయంలో ఆయన ప్రధాన ప్రతిపక్షనేత స్థానం ఖాళీగా కనిపించింది. కొత్త గవర్నర్ బాధ్యతలు చేపట్టాక, తొలిసారిగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరు కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎంఐఎం వాకౌట్**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభ సూచికగా తొలుత రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ గేయం వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఎంఐఎం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడంపై ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.

# ఆస్కార్ ఉత్తమ చిత్రం 'ఒన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్'

**మొదటిపేజీ తరువాయి**

ఆస్కార్ అవార్డులను అందుకున్నారు.ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ పురస్కారాన్ని బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా అందజేశారు. కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణను ప్రేక్షకులు, విమర్శకులే కాదు ఆస్కార్ జ్యూరీ సైతం ఫిదా అవుతుందని 'ఒన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్' సినిమా నిరూపించింది. యావత్ ప్రపంచం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల్లో 13 విభాగాల్లో పోటీ పడిన ఈ సినిమా ఏకంగా 6 అవార్డులను గెల్చుకుని విజయకేతనాన్ని ఎగురవేసింది. తండ్రీ కొడుకుల అనుబంధం, భావోద్వేగాల నేపథ్యంలో బిడ్డ నమ్మకాన్ని గెలుచుకోవడం కోసం ఓ తండ్రి చేసిన పోరాటమే ఈ సినిమా. బ్లాక్ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు.

**ఉత్తమ చిత్రం : ఒన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్**


'ఇన్ మెమరియమ్' సెగ్మెంట్‌లో హాలీవుడ్ ప్రముఖులతోపాటు మన భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్‌కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దగ్గజాలకు ఆస్కార్ ఘన నివాళి అర్పిస్తూ ఓ వీడియోను ఆస్కార్ పురస్కార ప్రదానోత్సవంలో ప్రదర్శించారు.

# సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు...

## తెలంగాణ కవి సిధారెడ్డికి జాతీయ పురస్కారం

## 'అనిమేష' అనే దీర్ఘ కవితా సంపుటికి దక్కిన గౌరవం

**హైదరాబాద్, మార్చి 16 ప్రజావినికిడి**




ప్రముఖ కవి, విమర్శకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డిని అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు - 2025' వరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించిన వార్షిక పురస్కారాల్లో తెలుగు విభాగంలో ఆయన రాసిన 'అనిమేష' అనే దీర్ఘ కవితా సంపుటికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సిధారెడ్డిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభినందించారు. తెలంగాణ అస్తిత్వాన్ని, మట్టి వాసనను తన సాహిత్యంలో అక్షరబద్ధం చేసిన అరుదైన కవి సిధారెడ్డి అని కొనియాడారు. ముఖ్యంగా కరోనా సంక్షోభం సమయంలో మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులను 'అనిమేష' ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన ప్రశంసించారు. కేటీఆర్, హరీశ్ రావు, దేశపతి శ్రీనివాస్ వంటి ప్రముఖులు కూడా నందిని సిధారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# అమరజీవి త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

**అమరావత్‌మార్చి 16 ప్రజావినికిడి**

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు,

ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.

గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

## గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్, మార్చి 16 ప్రజావినికిడి**



ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం17 మార్చి 2026

# ఘనంగా ఓపిడిఆర్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు

## హాజరైన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ లోని బాటసింగారం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం లోనే డి ఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఓ పి డి ఆర్ 15వ మహాసభ ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సభలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, పౌర హక్కుల పరిరక్షణే ధ్యేయంగా రెండు రోజుల పాటు సాగిన ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమోక్రాటిక్ రైట్స్ (ప్రాణ=) తెలంగాణ రాష్ట్ర మహాసభలు సోమవారం నాటి ప్రతినిధుల సభతో విజయవంతంగా ముగిశాయి. నిన్న ప్రారంభమైన బహిరంగ సభ స్ఫూర్తితో,నేడు జరిగిన ప్రతినిధుల సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హక్కుల కార్యకర్తలు, మేధావులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతినిధుల సభలో ప్రధానంగా ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిణామాలపై లోతైన చర్చ జరిగింది. రాజ్యాంగబద్ధమైన హక్కుల ఉల్లంఘన, అణచివేత ధోరణులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచాలని సభ తీర్మానించింది. క్షేత్రస్థాయిలో పౌర హక్కుల పరిరక్షణ కోసం పని చేసే కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రజాస్వామ్య విలువల కోసం రాజీలేని పోరాటం చేయాలని ప్రతినిధులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను కాపాడటంలో ఓపిడి ఆర్ ఎల్లప్పుడూ ముందుంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిటీలను విస్తరించడం ద్వారా పౌర హక్కుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ మహాసభలు పిలుపునిచ్చాయి. సమావేశంలో పలు తీర్మానాలు ప్రతిపాదించారు. ఈ రెండు రోజుల కార్యక్రమం హక్కుల ఉద్యమ చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధం



**ప్రజావినికిడి,(వాజేడు):మార్చి 17,**బొల్లారం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది బాడిశ రాధ అనే గిరిజన మహిళ కు చెందిన తాటాకు ఇల్లు దగ్ధం అయింది. అగ్నిప్రమాదం ఆదివారం రాత్రి జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే మొరుమూరు సర్పంచ్ మడకం సుభద్ర,కార్యదర్శి జి.కార్తీక్,రెవిన్యూ అధికారులు అగ్నిభాదితకుటుంబాన్ని పరమర్శించి, ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామని తెలిపారు. బాడిష శారద భర్త ముత్తయ్య తాటి ఆకుల ఇల్లు పూర్తిగా కాలి పోయినది ఇట్టి ప్రమాదం లో ఇంట్లో ఉన్న 20,000 నగదు 1 క్వింట బియ్యం ఇంటి సామాగ్రి పూర్తిగా కాలిపోయినవి ఇట్టి ప్రమాద బాధితులకు ప్రభుత్వము తరుపున 25,కిలోల బియ్యం గిర్ధవర్ కుమార్ పంపిణీ చేసారు.

# రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణికి (52) ఫిర్యాదులు..





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు సమస్యల పరిష్కారం నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 23,ఇతర శాఖలకు 29,మొత్తం 52 దరఖస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లుసంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన సర్పంచ్ సరోజనీ



**ప్రజావినికిడి,(వాజేడు):**పేరూరు పంచాయతీ పరిధిలో సోమవారం నూతన సిసి రోడ్లు పేరూరు సర్పంచ్ గొడ్డే సరోజినీ దేవి, ఉపసర్పంచ్ సంపత్ కుమార్, వార్డు సభ్యులు కాంగ్రెస్,బిఆర్ఎస్ కూటమి నాయకులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు ఉత్సవాలు..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు సైదాబాద్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వ భక్తి సేవ ప్రచార్ పరివార్ ప్రచారకులు ఓం స్వామి స్వరూప జీ అన్నారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలోనే 35 అడుగుల సాయి బాబా విగ్రహము నెలకొనడం ఇక్కడ ఎంతో విషష్టమైనదని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో ప్రతిరోజు ఉచితంగా నవగ్రహ,శివ అభిషేకాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాల కార్యక్రమానికి వేలాది భక్తులు తరలివచ్చి ఈ సేవను వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆలయంలో ముఖ్యంగా ప్రతి గురువారం నాడు శిరిడి సాయిబాబాకు అభిషేకం,అర్చన కార్యక్రమం తదుపరి అన్నదాన కార్యక్రమాలు కూడా జరుగుతాయని తెలిపారు. ఇక్కడ ప్రాంతం వారే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి.రామకృష్ణ,ఎన్ ప్రసాదరావు, సెక్రటరీ జి.సుదర్శన్ రెడ్డి, కైలాస శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్జి గ్యాస్ కొరతను వెంటనే తీర్చాలి..




**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** సిఎన్జి గ్యాస్ కొరతను వెంటనే తీర్చాలని పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ జెఎసి కన్వీనర్ బి.వెంకశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్యాస్ (సి.ఎన్.జి) కొరతతో చాలా మంది ఆటో,క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ఎల్.పి.జి గ్యాస్ తోపాటు (సిఎన్జి) కొరతను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా బి.వెంకశం మాట్లాడుతూ, ఇంటి అవసరాలకు ఉపయోగించే ఎల్.పి.జి గ్యాస్ తో పాటు వాహనాలలో వాడే (సి.ఎన్.జి) గ్యాస్ భారీ కొరత ఏర్పడిందన్నారు. దీంతో అనేక ప్రైవేట్ బంకుల్లో రూ. 60 ఉన్న (సి.ఎన్.జి) గ్యాస్ ధరను రూ.100 కు పెంచడం జరిగిందని,దాని కోసం సుమారు 5,6 గంటలు లైన్ వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ఇప్పటికే గత రెండున్నర సంవత్సరాల నుంచి ఆటో డ్రైవర్లు గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచడం, గ్యాస్ కొరతతో రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. ఇరాన్ దేశంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దురాక్రమంగా దాడులు చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి, ఇరాన్ దాడులు ఆపేలా చర్చలు జరపాలని కోరారు. ఒకవైపు గ్యాస్ సంక్షోభంతో ప్రజలు విలవిలలాడుతూ, ఉంటె,మరోవైపు గ్యాస్ ఎజెన్సీ డిస్టిబ్యూటర్లు అడ్డగోలుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికే గ్యాస్ కొరతతో హైదరాబాద్ నగరంలో అనేక హోటళ్లు మూతబడ్డాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి, గ్యాస్ కొరతను నివారించాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఆటో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై స్పందించాలని, లేని పక్షంలో ఈ నెల 25వ తేదీన ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది ఆటో డ్రైవర్లతో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో వి.ప్రవీణ్(టియుసీఐ), ఎ.సత్తిరెడ్డి(టీఎడి ఎస్),ఎం.ఎ. సలీం(తెలంగాణ జాగృతి), శ్రీకాంత్(సీఐటీయూ), యాదగిరి(టిఎన్ సి హెచ్),జంగయ్య, ఎస్.అశోక్, మున్నూరు కృష్ణ, యం.నర్సింహా, యం.శ్రీనివాస్, కొమురెల్లి బాబు, ఉమర్ ఖాన్, మురళి(ఎఐటియుసి) తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రసంగంలో స్పష్టత లేదు..




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** తెలంగాణ అసెంబ్లీలో జరిగిన గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై స్పష్టత లేదని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర రాము గౌడ్ ఆరోపించారు. ముఖ్యంగా నిరుద్యోగం,ధరల పెరుగుదల,విద్య, వైద్య రంగాల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ కనిపించలేదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాల్సిన అంశంపై కూడా గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా, యూరియా పై మాట్లాడలేదన్నారుఅదనంగా, గోదావరి జలాలను నల్లమల అడవుల గుండా తీసుకెళ్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంలో పేర్కొంటుండగా ఆ అంశాన్ని తెలంగాణ గవర్నర్ ప్రసంగంలో ఖండించలేదన్నారు. తెలంగాణ హక్కులు,రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు తక్షణం చట్టబద్ధత కల్పించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన విద్య వైద్య రంగాలకు కనీసం 35% నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధ హామీ ఇవ్వకపోతే, అలాగే విద్య, వైద్య రంగాలకు 35% నిధులు కేటాయించకపోతే ఈ నెల 23న "చలో అసెంబ్లీ" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ హెచ్చరించారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నిరసన



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రైతులకు వెన్నుపోట్లు.. రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు.. అంటూ గన్ పార్క్, అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
హిమాయత్ నగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సమాజానికి విశేష సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మిక మహిళలకు చింతల రామచంద్ర రెడ్డి చీరలను పంపిణీ చేసి వారిని సన్మానించారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజం కోసం కష్టపడే పారిశుధ్య కార్మికులను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సిటీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జీ, హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు పీ. ప్రసాద్,బీజేపీ సిటీ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, నవీన్, కేశబోయిన కవిత, అర్జున్ సింగ్, తుల్జా రామ్, కార్తిక్,వాణి, మనీలా,శాంతి, అభిషేక్ యాదవ్, నందు,శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్లను విడిపించిన జాన్ వెస్లీ




**ప్రజావినికిడి, (అంబర్ పేట్) :** అంగన్వాడి వర్కర్ల హెల్పర్స్ యూనియన్ చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని జయలక్ష్మి, కోశాధికారి మంగని పోలీసులు అరెస్టు చేసి అంబర్పేట్ పోలీస్ స్టేషన్ లో పెట్టడం జరిగింది. జయలక్ష్మి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ అంబర్పేట్ పోలీస్ స్టేషన్కు వచ్చి నాయకులని పరామర్శించి పోలీసు అధికారులతో మాట్లాడి విడిపించడం జరిగింది. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ నగర కార్యదర్శి సుబ్బారావు తదితరులు ఉన్నారు.జాన్ వేస్లీ మాట్లాడుతూ,అంగన్వాడీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18 వేల రూపాయలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తా ఉంటే మహిళలని చూడకుండా పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దుర్మార్గమని అన్నారు.గతంలో అంగన్వాడీల పట్ల దురుసుగా ప్రవర్తించిన ప్రభుత్వాలు కూలిపోయాయని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడడం ఏమైన చర్యా అని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి నిర్బంధాల్ని మానుకోకపోతే గ్రహత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని అన్నారు.లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## గండిపేట వద్ద విషాదం..

### మూసిలో గల్లంతైన ముగ్గురు యువకులు మృతి..



**ప్రజావినికిడి, (గండిపేట):మార్చి 16,** గండిపేట జలాశయం దిగువన ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది. చేపల వేట కోసం వెళ్ళి నిన్న సాయంత్రం గల్లంతైన ముగ్గురు యువకులు మృతి చెందారు. పోలీసులు, రెస్క్యూ టీమ్ చేపట్టిన గాలింపు చర్యల్లో నేడు వారి మృతదేహాలు లభ్యమయ్యాయి.ఘటన: చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతు.మృతులు: కార్తీక్ (25), గోవర్ధన్ (23),వెంకటేష్ (25).నివాసం: మృతులంతా హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్ ప్రాంతానికి చెందిన వారు.గాలింపు చర్యలు:నిన్న సాయంత్రం గల్లంతవగా, ఆదివారం రోజు ఉదయం రెస్క్యూ టీమ్స్ సాయంతో పోలీసులు మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను ఉస్మాన్ ఆస్పత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# "దానక్క సంగమేశ్వర్"

# నీ బ్లాక్ మెయిలింగులు మానుకో..

- ◆ దళితుల భూమికి దళారీగా మారి భూమి విక్రయించింది నువ్వు కాదా..?
- ◆ దళితుల పేరుతో కమిషన్లు దండుకుంది నువ్వేకదా..
- ◆ దళితుల భూమిని ఎమ్మెల్యే అక్రమంగా కాజేశారని అబద్ధాలు చెప్పడం న్యాయమా..?
- ◆ నీకు "భూ"విక్రయంలో కమిషన్లు ఇవ్వనందుకు ఎమ్మెల్యే కుటుంబం పై ఆరోపణలు..
- ◆ గుర్రంపల్లి "భూ" విక్రయదారు గొల్లగూడెం శివకళ సంచలన వ్యాఖ్యలు...
- ◆ సంగమేశ్వర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని స్పష్టీకరణ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):**
అక్రమమేదో సక్రమమేదో నీకు తెలీయదా దానక్కసంగమేశ్వర్..? దళితుల భూమిని అక్రమంగా ఎమ్మెల్యే కుటుంబం కాజేసిందని నిందారోపణలు చేసిన నువ్వు ఇలా అన్యాయంగా ఒక మహిళపై అబాండాలు వేయడం నీకు తగునా..భూ క్రయవిక్రయాల్లో నీవు డిమాండ్ చేసిన కమిషన్ పెద్ద మొత్తంలో నీకు ముట్టనందుకు నీ అతి తెలివితేటలతో రాజకీయం చేసిన పద్ధతి బాగా లేదని,నన్ను మానసికంగా హింసించడంతో పాటు సమాజంలో గౌరవ మర్యాదలు ఉన్న ఎమ్మెల్యే కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నావని చౌదరిగుడ మండలం గుర్రంపల్లి గ్రామంలో తనకు ఉన్న భూమి విక్రయించిన గొల్లగూడెం శివకళ సంచలన వ్యాఖ్యలు చేశారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది, ఆల్ ఇండియా సమతా పార్టీ నేత దానక్క సంగమేశ్వర్ తీరుపై గొల్లగూడెం శివకళ ధ్వజమెత్తారు. గుర్రంపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 10లో తనకు 7ఎకరాల 24 గుంటల భూమి పట్టా భూమి ఉందని గొల్లగూడెం శివకళ స్పష్టం చేశారు.ఈ భూమిని ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బుతో 2021 లో షఫీ ఉల్రబ్, యూనిస్ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. నా సొంత అవసరాల కోసం భూమిని ఎమ్మెల్యే సతీమణి అనురాధకు నిబంధనల ప్రకారం 2 ఎకరాల 22 గుంటల భూమి అమ్మడం జరిగిందని తెలిపారు. నా పట్టా భూమిని నేను నిబంధనల ప్రకారం అమ్మితే దళితుల భూమిని ఎమ్మెల్యే కాజేశారని ఆయనతో పాటు ఆయన సతీమణి పై తప్పుడు ప్రచారం చేసి సోషల్ మీడియాలో ప్రజలను అయోమయానికి గురిచేసి తన పరువుతో పాటు ఎమ్మెల్యే కుటుంబ పరువు కూడా తీయడం సరికాదని గొల్లగూడెం శివకళ పేర్కొన్నారు.

### దానక్క సంగమేశ్వర్ వచ్చింది ఇందుకే..

గుర్రంపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 10లో గ్రామానికి చెందిన దళితుడు మహేందర్ కు చెందిన పట్టా భూమిలో ఇతర దళితులు ఏళ్ల తరబడి కాస్తు చేసుకుంటూ జీవనం సాగించేవారు. అయితే ఈ పొలాన్ని పట్టాదారుడైన మహేందర్ తన అవసరాల కోసం విక్రయించడానికి పూనుకోగా భూమిపై పొజిషన్లో ఉన్న దళిత రైతులు అడ్డుపడ్డారు.ఈ పరిస్థితుల్లో ఆల్ ఇండియా సమతా పార్టీ అధ్యక్షుడు దానక్క సంగమేశ్వర్ భూ సమస్యలో రంగ ప్రవేశం చేశారు. మహేందర్ కు కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పించారు. ఏళ్ల తరబడి కాస్తు చేస్తూ ఉన్న రైతులను దౌర్జన్యంగా బయటికి పంపించాడనీ గొల్లగూడెం శివకళ పేర్కొంది. సదరు రైతులను నయాన భయాన బెదిరించి రాజీ కుదిరించి అదే గ్రామానికి చెందిన కాంగారీ శ్రీనివాస్ రెడ్డికి (నవాజ్ రెడ్డి కుమారుడు) కొంత భూమిని విక్రయించారు. ఇందులో నిక్షేపంగా దానక్క సంగమేశ్వర్ తన కమిషన్ తీసుకున్నాడు. ఆ తర్వాత భూమిని అమ్మాలనుకున్న గొల్లగూడెం శివకళకు కూడాఅన్ని అన్ని విధాల సహకరిస్తానని నమ్మించి సెటిల్మెంట్ కు సంబంధించి ఫోన్ పే ద్వారా కొంత డబ్బు కూడా ముట్ట చెప్పామని, అదేవిధంగా మరికొంత నగదు కూడా ఇవ్వడం జరిగిందని బాధితురాలి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సదరు ఆధారాలను కూడా బాధితురాలు మీడియాకు విడుదల చేసింది. ఎమ్మెల్యే సతీమణి నిబంధనల ప్రకారం తన వద్ద కొనుగోలు చేసిన భూమి విషయంలో అతను ఆశించిన పెద్ద మొత్తంలో కమిషన్ ను నేను ఇవ్వక పోవడంతో ఈరోజు కొత్త పంచాయతీకి సంగమేశ్వర్ తెర లేపారని బాధితురాలు ఆరోపించింది.ఈ విషయాలకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదు.అయితే దానక్క సంగమేశ్వర్ ఓ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేస్తున్నారనీ అతని రాజకీయ కక్షలను తీర్చుకోవడానికి, అదేవిధంగా ప్రచారం కోసం ఇలా తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నాడని ఆమె ఆరోపించింది. దళితులను మోసం చేశారని చెబుతున్న దానక్క సంగమేశ్వర్ దళితులను కేసుల పేరిట వాడుకుని వారి భూమిని అగ్రవర్ణాలకు అమ్మించినప్పుడు కులం గుర్తుకు రాలేదా? జాతి గుర్తుకు రాలేదా? అని ఆమె ప్రశ్నించింది.తన స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలను వాడుకుంటూ ఎమ్మెల్యే కుటుంబం పైన నిందలు వేసి తనను మానసికంగా వేధించిన సంగమేశ్వర్ పై పోలీస్ స్టేషన్లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు.

### కులాన్ని అడ్డం పెట్టుకుని బ్లాక్ మెయిలింగ్ మానుకో..

దళిత కులాన్ని అడ్డం పెట్టుకుని ఇతర కులస్తులపై బ్లాక్ మెయిలింగ్ లకు దిగుతున్న దానక్క సంగమేశ్వర్ తన పద్ధతి మార్చుకోవాలని శివకళ ఆమె కుటుంబ సభ్యులు హెచ్చరించారు. పవిత్రమైన న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ,తన క్లైంట్లకు సంబంధించిన భూముల్లో సొంత తెలివితేటలు ప్రదర్శించి భూ క్రయవిక్రయాల్లో ఇన్వాల్వ్ అయ్యి బ్లాక్ మెయిలింగ్ లకు దిగుతూ డబ్బు కోసం డిమాండ్ చేస్తున్న దానక్క సంగమేశ్వర్ పై బార్ అసోసియేషన్లో కూడా ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు. న్యాయవాది వృత్తి అంటే తమకు ఎంతో గౌరవం ఉందని వారు తెలియజేశారు. ఇకనైనా తన పద్ధతి మార్చుకోవాలని అనవసరంగా ప్రముఖులపై రాజకీయ కుట్రతో అభండాలు వేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే జాతి మొత్తం నీకు గుణపాఠం చెబుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇందులో ముఖ్య విషయం ఏమిటంటే సోషల్ మీడియాకు విడుదల చేసిన వీడియోలో దానక్క సంగమేశ్వర్ వెంట నిలబడిన రైతులకు ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదు. వారిని మభ్యపెట్టి పక్కన నిలబెట్టుకున్న సంగమేశ్వర్ ఇకనైనా వాస్తవాలు గ్రహించుకోవాలని హితవు పలికారు.



# సంగెం భూ మాయ 4

### ష్..... గప్ చుప్...!

- సర్వం దిండి బై గోదావరి మయం..
- భూదాన్ భూమి అన్యాక్రాంతం లో వారి స్టైలే వేరు..
- పేదల భూముల్లో దర్జాగా దర్పం..
- రెవెన్యూ అధికారుల మౌనం వెనక ఆంతర్యమేమి..
- 30కోట్ల భూమి అన్యాక్రాంతంపై విచారణ ఏది..?
- అధికార యంత్రాంగాన్ని అడ్డుకుంటున్నది ఎవరు..?

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కోట్ల విలువచేసే భూదాన్ భూములు నిబంధలకు విరుద్ధంగా అన్యాక్రాంతం అవుతుంటే అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనడానికి
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం సంగెం గ్రామంలో వెలుగు చూసిన అక్రమమే నిదర్శనంగా చెప్పవచ్చు. భూదాన్ బోర్డు పేదలకు పంచిన భూములను అక్రమంగా కొనుకోలు చేసి దర్జాగా బడా వ్యాపారులు దర్పం ఒలకబోస్తున్నా అధికారులు చూస్తూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప కనీసం విచారణ కూడా చేయడం లేదనే విమర్శలున్నాయి. కేశంపేట మండలం సంగెం గ్రామంలో 32/7 లో పేద రైతుల నుండి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను అక్రమ పద్ధతిలో కొనుగోలు చేసి తెలివిగా ఆ డాక్యుమెంట్లను ప్రైవేటు బ్యాంకు లలో డిపాజిట్లు చేశారు. తదనంతరం మరింత తెలివిని ఉపయోగించి సదరు భూదాన్ భూమిని దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొనుగోలు చేసి రూ.30 లక్షల ఫీజు చెల్లించి అక్రమంగా భూదాన్ భూమిని నాన్ అగ్రికల్చర్ గా కన్వర్షన్ చేసుకున్నారు. అసలు భూదాన్ భూములు రిజిస్ట్రేషన్ కూడా కాకూడదు కానీ ఇక్కడ మాత్రం యదేచ్ఛగా సబ్ రిజిస్టర్ లు రిజిస్ట్రేషన్లు చేస్తూ వస్తె మన రెవెన్యూ అధికారులు అట్టి భూములను నాలా కన్వర్షన్ చేసేశారు. ఇదంతా వినడానికి విచిత్రంగా ఉన్నా జరిగింది మాత్రం ఇదే.దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు అన్నీ తెలిసే ఈ భూదాన్ భూములను కొనుగోలు చేశారనే విమర్శలున్నాయి. ఎవరో మాయమాటలు నమ్మి ఆశపడి తమ భూములను గిరివి పెట్టీ డబ్బులు తీసుకున్నామే కానీ అమ్మలేదని అమాయక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యక్తులు రైతులకు అప్పు ఆశ చూపి డబ్బులు ఇచ్చి సంతకాలు పెట్టించుకున్నారని, డబ్బులు తిరిగి చెల్లిస్తే వాటిని కాన్సిల్ చేసుకుంటామని చెప్పి మాట మార్చి ఇతరులకు అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపిస్తున్నారు. వీరి ఆరోపణలు నిజం అనిపించే విధంగానే ప్రొహిబిటెడ్ లో ఉన్న భూదాన్ భూములు రిజిస్టర్ లు, నాలా కన్వర్షన్ లు కూడా జరిగి పోయాయి. చివరగా ఈ భూదాన్ భూములను కైవసం చేసుకున్న దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆ భూములను కాపాడుకునేందుకు తమ పలుకుబడిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సంగెం భూదాన్ భూములపై ఇంత అలజడి రేగుతున్నా అధికారులు నోరు మెదపకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలున్నాయి. పేదలు ఉండాల్సిన భూముల్లో పెద్దలు పాగా వేసి రూ.30 కోట్ల విలువైన భూముల్లో దర్పం చూపుతూ అధికారులను తమదైన శైలిలో చేతిలో పెట్టుకున్నట్లు విమర్శలు వెల్లడవుతున్నాయిరెవెన్యూ అధికారుల మౌనం వెనుక వీరి పలుకుబడి ఉందనే ఆరోపణలున్నాయిఇదిలా ఉండగా ప్రస్తుతం భూములు కోల్పోయిన అమాయక రైతుల పరిస్థితి ఏమిటి...? ఇప్పుడు వారు ఏమంటున్నారు అనే పలు విషయాలు మరో కథనంతో మీ ముందుకు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గుర్రపు డెక్కలను వెంటనే తీసివేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశం..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
పలించిన సుధీర్ రెడ్డి కృషి. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో పలు చెరువుల నందు గుఱ్ఱపుడెక్క ఆకుతో నిండిపోయి విపరీతమైన దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పలువురు ప్రజలు సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో వారు వెంటనే స్పందించి గత రెండు రోజుల క్రితం(శుక్రవారం) ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు చెరువుల్లో(మాన్సూరాబాద్ పెద్ద చెరువు,హయత్ నగర్ కుమ్మరికుంట) నిండిపోయిన గుఱ్ఱపుడెక్క ఆకులను పరిశీలించిన నేపథ్యంలో సుధీర్ రెడ్డి అక్కడి చుట్టుపక్కల కాలనీవాసులకు ఒక భరోసా ఇవ్వడం జరిగింది.ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇట్టి గుఱ్ఱపుడెక్క ఆకును రెండు,మూడు రోజుల్లో తొలగించే ప్రక్రియ చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అట్టి హామీల్లో భాగంగా అధికారులు వెంటనే అప్రమత్తమైన ఆదివారం రోజు హయత్ నగర్ కుమ్మరికుంట చెరువు నందు పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు ప్రక్రియ ప్రారంభం చేయడం జరిగింది.ఈ తొలగింపు కార్యక్రమంలో స్థానిక జీ.హెచ్.ఎం.సీ.ఎంటమాలజిస్ట్ సిబ్బంది దగ్గరుండి వారి పర్యవేక్షణలో గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానికి చుట్టుపక్కల కాలనీవాసులు సుధీర్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి గుఱ్ఱపుడెక్క పనులు పూర్తి అయిన అనంతరం కాలనీల యందు ఫాగింగ్ కార్యక్రమం




చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఆదివారం రోజు సుధీర్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ వెళ్లిన నేపథ్యంలో వారు ఇట్టి ప్రదేశాల్లో పర్యటించలేకపోవడం జరుగుతుంది అని తెలపడం జరుగుతుంది.అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సుధీర్ రెడ్డి కి మా ధన్యవాదాలు..ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తాము చేయకుండ పక్కవారిని పనులు చేయకుండా తమ ఉనికిని కాపాడుకునే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.ఈ వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారు అని త్వరలోనే వారికి గట్టి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,గోరిగె ప్రదీప్,అధికారులు నీలిమ,దీపక్, విజయలక్ష్మి, బలరాం,బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన కలకలం

**ప్రజావినికిడి, (గండిపేట,): మార్చి 16,**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోనినార్సింగిలో ఐదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య నిందితుడిని పోలీసులుఅరెస్ట్ చేసారు.హైదరాబాద్ నగరంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. నార్సింగి ఎ సి పి



రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.నార్సింగి లేబర్ క్యాంపులో నివాసం ఉంటున్న ఒక కుటుంబానికి చెందిన ఐదేళ్ల బాలిక కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు సాయంత్రం వరకు వెతికారు.ఆచూకీ లభించకపోవడంతో రాత్రి సుమారు 10 గంటల సమయంలో నార్సింగి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు బిశ్వా అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేశారు. విచారణలో అతడు బాలికకు చాక్లెట్ ఆశ చూపించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసినట్లు వెల్లడైంది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గొడవలకు కారకులైన వారిపై పోలీసుల చర్యలు

**ఒక సంవత్సరము లక్ష రూపాయలకు బైండోవర్**

**మత విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు..**
**షాద్ నగర్ పోలీస్ సిబ్బంది..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణ కేంద్రంలో 14వ తేదీ నాడు నాడు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా కాలనీ నందు జరిగిన హిందూ ముస్లిం గొడవలో భాగంగా గొడవకి కారకులైన ఎండి షరీఫుద్దీన్, ఎండి ఇబ్రహీం పాషా,మొహమ్మద్ ఇలియాస్ పాషా,సయ్యద్ అబ్బు బకర్ మరియు రియాజ్ అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మార్చి 16, 2026 నాడు వారిని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడమే కాకుండా ఎమ్మార్వో దగ్గర ఒక్క సంవత్సరము లక్ష రూపాయలకు బైండోవర్ చేయనైనదని షాద్ నగర్ పోలీసులు తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసుల కఠిన చర్యలు ఉంటాయని పోలీసు సిబ్బంది తెలిపారు.

**బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వారిపై చర్యలు**
అదేవిధంగా మార్చ్ 15, 2026 నాడు షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ తో దుర్భాషలాడి బస్సు డ్రైవర్ పై దాడికి పాలుపడిన వ్యక్తులు అయిన హమాద్, ఇబ్రహీం మరియు అమీరుద్దీన్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఆదివారం రోజు మార్చ్ 16, 2026 నాడు వారిని పోలీసు అదుపులోనికి తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ఎమ్మార్వో దగ్గర ఒక్క సంవత్సరము, లక్ష రూపాయలకు బైండోవర్ చేయనైనది.ఈ సందర్భంగా ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా పాల్పడి, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి కఠినమైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని,కావున ఎవ్వరు కూడా ఎలాంటి ఆసాంఘిక కార్యక్రమాలకు పాలు పడవద్దుఅని షాద్ నగర్ పోలీస్ సిబ్బంది. తెలియజేయడమైనది.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో మరో మణిహారం

**ఆలేఖ్య టవర్స్ నుంచి ఎల్బీనగర్ ఫ్లై ఓవర్ల క్రింద నూతనంగా నిర్మించిన క్రీడా మైదానాలను పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో, ఫ్లైఓవర్ల క్రింద ఉన్న స్థలం వృథా కాకుండా చిన్నారులు, యువత సీనియర్ సిటిజన్ల కోసం ఆట మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు, సేదతీరడానికి బల్లలు ఏర్పాటు చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఒక కొత్త ఆలోచనను ప్రతిపాదించారు. ఈ విషయాన్ని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా,వారు వెంటనే స్పందించి ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు.
దాని భాగంగా ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ క్రింద నాసా గుర్తించిన కొన్ని వేల మొక్కలతో ఒక అద్భుతమైన ఆక్సీజన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ ఎంతో మంది ప్రజలు కాలుష్యం లేని స్వచ్ఛమైన వాతావరణంలో వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.అలాగే సాగర్ రింగ్ రోడ్ వద్ద



ఆలేఖ్య టవర్స్ నుండి ఎల్బీనగర్ వైపు వెళ్లే రహదారిపై కొత్త ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టబడింది.ఆ పనుల్లో భాగంగా 02.02.2022 న సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎస్.ఆర్.డి.పీ మరియు జీ.హెచ్.ఎం.సీ అధికారులతో సమావేశం నిర్వహించి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి,ఫ్లైఓవర్ క్రింద క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులు ప్రతిపాదనలు కూడా పంపారు.దాని తరువాత 09.03.2024 న గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆ స్కై ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. అనంతరం 20.05.2025 న ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ని కలిసి,గతంలో ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాలకు నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేసి,వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.కమిషనర్ వెంటనే స్పందించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారం పనులు ప్రారంభమై ప్రస్తుతం పూర్తయ్యాయి.
దీంతో ప్రస్తుతం ఆ ఫ్లైఓవర్ క్రింద క్రికెట్ మైదానం, వాలీబాల్ షటిల్ కోర్టులు పూర్తి స్థాయిలో నిర్మించబడ్డాయి. ఇప్పుడు అక్కడ చిన్నారులు ఉత్సాహంగా ఆటలు ఆడుతూ సమయాన్ని సార్థకం చేసుకుంటున్నారు.అలాగే ఈ క్రీడా మైదానాల్లో చిన్నారులకు ఉచిత ప్రవేశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆ ప్రదేశంలో ఒక అద్భుతమైన స్థూపం నిర్మించాలని కూడా సూచించారు.

# అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్

**క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ**

**నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు నోటీసులు**

**ఏప్రిల్ 30వరకు గడువు**

**అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం..**

**క్యూర్ పరిధిలో హౌసింగ్ పై**

**మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో కలిసిమంత్రి పొంగులేటి సమీక్ష**






**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
రంగారెడ్డి సంగారెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ ( కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్దం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అద్దెకు ఇస్తున్నవారికి,ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే,జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు,డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని,ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు.అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అద్దె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ,ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి,ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కటక్ ఆస్పత్రిలో దారుణం

### ఐసియులో చెలరేగిన మంటలు

### పదిమంది రోగుల దుర్మరణం





**భువనేశ్వర్, మార్చి 16 ప్రజావినికిడి**ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపివేయాలి

### యుద్ధం వల్ల గ్యాస్, పెట్రో కొరత ఏర్పడి భారత ప్రభుత్వం తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలి..

### యుద్ధం వద్దు ప్రపంచశాంతి ముద్దు ఇరాన్ పై యుద్ధోన్మాదని తక్షణమే ఆపాలి

### సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్ - సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి...





**ప్రజావినికిడి,, (శంషాబాద్,) మార్చి 16,** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వల్ల దేశంలో పెట్రో గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని తక్షణమే యుద్ధాన్ని ఆపాలని దేనికి భారత ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. యుద్ధం వద్దు ప్రపంచశాంతి ముద్దు ఇరాన్ పై యుద్ధోన్మాదని తక్షణమే ఆపాలని. గ్యాస్ పెట్రో కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ మండల కేంద్రంలో వంట గ్యాస్ పొయ్యి పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి కేంద్రంలో జాతీయ రహదారి 44 లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు

గల్ఫ్ దేశాలలో ఆయిల్ నిక్షేపాలపై కన్ను వేసిన అమెరికా ఎలాగైనా అక్కడ ఉన్న ప్రభుత్వాలను కూల్చి తమకు అనుకూలమైన ప్రభుత్వాలను తెచ్చుకోవడానికి మాట వినని ఇరాన్ పైన దాడి చేసి ఆ దేశ సుప్రీమును హతమార్చడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఇరాన్ పై యుద్ధం వల్ల భారతదేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత పెట్రో ఇంధనం కొరత ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇది భారత ప్రధానికి కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు యుద్ధం ఇదే విధంగా కొనసాగితే రాబోయే కాలంలో గ్యాస్ ఇంధనం కొరతతో పాటు ఆహార ధాన్యాల కొరత కూడా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు అమెరికా ఆధిపత్యం కోసం జరిగే యుద్ధాలు ప్రపంచ ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని అమెరికా ధన దాహానికి పేద దేశాలు నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. అమెరికా యుధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం తటస్థ వైఖరి విడనాడి తన స్నేహితుడైన ట్రంప్ ను ప్రశ్నించాలని ఆయన తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి గిలక రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు శ్రీను, ఏఐటియుసి నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, నరేష్ నాయక్ ఇతర కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వృద్ధురాలు

### నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ ఫోటోలతో మోసం

### ఏకంగా రూ. 87.96 లక్షలు కొట్టేసిన మోసగాళ్లు

**హైదరాబాద్, మార్చి 16 ప్రజావినికిడి**



సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో ప్రజల వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారు. తాజాగా దేశ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటోలు, వీడియోలనే వాడుకుంటూ కేటుగాళ్లు రెచ్చిపోయారు. డీప్ ఫేక్ సాంకేతికతతో సృష్టించిన నకిలీ వీడియోను చూసి నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగా రూ. 87.96 లక్షలు పోగొట్టుకున్న ఘటన మల్కాజిగిరిలో వెలుగుచూసింది. అసలేం జరిగిందన్న విషయానికి వెళితే.. బాధిత వృద్ధురాలు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల గురించి వివరిస్తున్నట్లు ఉన్న ఒక వీడియో ఆమె కంటపడింది. అది ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తెలియని ఆమె, సాక్షాత్తు మంత్రి గారే చెబుతున్నారు కదా అని నమ్మి ఆ వీడియో లింక్‌ను క్లిక్ చేశారు. లింక్ క్లిక్ చేసిన వెంటనే సైబర్ కేటుగాళ్లు రంగంలోకి దిగారు. బాధితురాలికి వాట్సాప్ కాల్స్ చేసి తాము పెద్ద ట్రేడింగ్ సంస్థ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'ట్రేడ్ యాప్' అనే ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇందుకోసం ఆమె ఐడీ ప్రూఫ్స్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకుని, ఒక యూజర్ ఐడీ, పాస్వర్డ్ క్రియేట్ చేసి ఇచ్చారు. ఇక అంతే వారి అసలైన ప్లాన్ అమలు చేశారు. మొదట నమ్మకం కలిగించడానికి కేవలం రూ. 60 వేలు ఇన్వెస్ట్ చేయించారు. ఆ తర్వాత లాభాలు వస్తున్నట్లు నకిలీ గ్రాఫిక్స్ తో స్క్రీన్ పై చూపించి.. దఫదఫాలుగా మొత్తం రూ. 87.96 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తన అకౌంట్‌లో భారీగా డబ్బు కనిపిస్తుండటంతో, బాధితురాలు ఆ మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించారు. అయితే సాంకేతిక కారణాలు చెప్తూ కేటుగాళ్లు ఆమెను అడ్డుకున్నారు. ఎంత ప్రయత్నించినా డబ్బు చేతికి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇక బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ డబ్బు ఏ అకౌంట్ల లోకి వెళ్లిందో దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అనుమానాస్పద లింక్స్ లేదా కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నియోజకవర్గంలోని తండాలకు ప్రగతి వెలుగులే నా లక్ష్యం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. - మెండోని రాయి తండాలో రేషన్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రశాంతమైన తండాలలో ఏలాంటి వివాదాలు, ఘర్షణలు లేకుండా నిరాడంబరంగా జీవించే గిరిజనుల కోసం, వారి తండాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం మెండోని రాయి తండాలో రేషన్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ షాప్ లేకుండా ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు గిరిజన నేత సూర్య నాయక్ తన దృష్టికి తేవడం వల్లనే వెంటనే మంజూరు చేశానని వెల్లడించారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా గిరిజనులు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షాద్ నగర్ పట్టణంలో కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గిరిజనులకు ఏ కష్టం వచ్చినా ఇక్కడున్న శీను నాయక్,కుమార్, నెహ్రూ,సంజు,రవి లాంటి నాయకులు ఎవరికీ చెప్పిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రైతు బిడ్డ ఆదివారం రోజు ముఖ్యమంత్రి అయ్యాడని, మీలాంటి ప్రతి ఒక్కరి ఆశీస్సులతో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, తండాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు. పార్టీలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు జరిగినా, సేవాలాల్ జయంతి లాంటి కార్యక్రమాలు అయినా గిరిజనులతోనే ఆ కార్యక్రమాలకు ప్రత్యేక కళ వస్తుందని అన్నారు. గిరిజన మహిళల సంప్రదాయ దుస్తులు తనకు ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. గతంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నడుచుకుంటూ వెళుతున్న గిరిజన మహిళలను కారు ఆపి మరీ పలకరించి వారి కష్టాలు తెలుసుకొని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టి ఇవ్వాలని కార్యక్రమాన్ని ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేయని కార్యక్రమాలను రెండేళ్లలో చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చినప్పటికీ, సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. గిరిజన తండాలను ఆరోజైనా, ఈ రోజైనా పట్టించుకున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ బుజ్జి బాబు నాయక్,మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్,సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదిర కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అడగడం నేరమా?


## ప్రజాపాలన దరఖాస్తు పత్రం అంటే చిత్తుకాగితమా?

### ఇందిరమ్మ ఇల్లుకు కృష్ణయ్య ముదిరాజ్ దరఖాస్తు చేసుకోవడం వాస్తవం ఎదిర బిఆర్ఎస్ నాయకులు

### అసైన్డ్ భూములకు మేమే వారసులమని ఇంప్లిమెంట్ చేసుకున్న నాయకులు మీరు కదా?

### దళిత బంధు పొంది పార్టీ మారిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడడం మిడ్డూరం మీడియా సమావేశంలో ఎదిర బిఆర్ఎస్ నాయకులు




ప్రజా పాలన దరఖాస్తు రశీదు

జీపీ / వార్డ్ కోడ్:
దరఖాస్తు సంఖ్య: 323
శ్రీ / శ్రీమతి ఊరట లక్ష్మి తండ్రి / భర్త పేరు: కృష్ణయ్య గారి నుండి
మహాలక్ష్మి పథకం: ✓ రైతు భరోసా పథకం: ✓ ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓
గృహ జ్యోతి పథకం: ✓ చేయూత పథకం: — కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది.

గ్రామం / మున్సిపాలిటీ:
వార్డు నం.: 01 ఎదిర
మండలం: జిల్లెడ్ చౌదరిగూడ
జిల్లా: రంగారెడ్డి
తేదీ: 30/12/23
అధికారి సంతకం:
పేరు: Devoji
హోదా: Tech Asst
ముద్ర:

ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో ప్రజాపాలన దరఖాస్తు పత్రం అంటే చిత్తుకాగితమా?అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు ఎదిర బీఆర్ఎస్ నాయకులు. జిల్లెడ్ చౌదరిగూడ మండలం ఎదిర గ్రామంలో కృష్ణయ్య ముదిరాజ్ అనే వ్యక్తి నిన్న ఆదివారం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పలు వివాహ కార్యక్రమాలకు హాజరైతున్న సందర్భంలో అక్కడికి వచ్చిన కృష్ణయ్య ముదిరాజ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కలిసి తనకు అన్ని అర్హతలు ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న కూడా ఇందిరమ్మ ఇల్లును కేటాయించకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల అధికారులు అడ్డుకున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వివరించడంతో స్పందించి తను నివసిస్తున్న ప్రదేశాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ తరుణంలో ఆధరబాధరగా కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎదిర గ్రామంలో కృష్ణయ్య ముదిరాజ్ దరఖాస్తు చేసుకోలేదని,వారికి ఇల్లు కేటాయించామని అవాస్తవాలు మాట్లాడుతున్నారని,ఈరోజు ఎదిర గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కృష్ణయ్య ముదిరాజ్ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లుకు అప్లికేషన్ పెట్టుకోవడం వాస్తవమని దానికి సంబంధించిన రసీదు కూడా తమ వద్ద ఉందని,అప్లై చేసుకొని వారికీ ఎలా వస్తుంది అని,ఇస్తే కట్టుకోలేదని పేదలపట్ల అబద్ధాలు మాట్లాడం సరికాదని అన్నారు. అంతేకాకుండా దళిత బంధు ద్వారా ప్రయోజనం పొందిన వ్యక్తులు పార్టీలు మారి అదే దళిత బంధును విమర్శించడం విడ్డూరంగా ఉందని,అసైన్డ్ భూములకు మేమే వారసులమని ఇంప్లిమెంట్ చేసుకున్న వ్యక్తులు భూకబ్జాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, ఇకనైనా పేదలను గుర్తించి వారికి ఇల్లను కేటాయించడంలో ముందుండాలని అబద్ధాలు చెప్పడంలో ముందు ఉండకూడదని కాంగ్రెస్ నాయకులని హెచ్చరించారు బీఆర్ఎస్ నాయకులు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రాములు,ఎదిర గ్రామ డెప్యూటీ సర్పంచ్ గోడుగొనీపల్లి భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాసు నర్సింలు, ఈడిగి శివరాములు,దనపాల్లా శ్రీను, ఈడిగీ నరేష్,ఈడిగీ శివప్రసాద్,గడ్డమీది శేఖర్,ఈడీగీ శ్రీను తదతరులు పాల్గొనడం జరిగింది.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

### గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

### అర గంట ముందుగానే లోపలికి అనుమతి -క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి

### విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్



**అమరావత్ మార్చి 16 ప్రజావినికిడి**ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాద్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి దైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

## ఆస్కార్‌లు పండించిన మూవీ -ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం






కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్వోన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.



## ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది.

ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

## బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు



బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

## సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ విడుదల



తమిళ స్టార్ హీరో సూర్య, యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ కాంబినేషన్ తెరకెక్కుతున్న సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి వరుస విజయాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ్, తెలుగు ద్విభాషా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## చిన్న నిర్మాతలతో ఏపీ, తెలంగాణ సీఎంలు చర్చలు జరపాలి : చదలవాడ శ్రీనివాసరావు



తెలుగు చిత్ర పరిశ్రమకు చిన్న నిర్మాతలే వెన్నెముక అని, అయితే ప్రస్తుతం వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న నిర్మాతలను ఆదుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారితో చర్చలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో చదలవాడ మాట్లాడారు.

పరిశ్రమలో ఎక్కువ సినిమాలు తీసేది చిన్న నిర్మాతలేనని, కానీ వారి పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. చిన్న సినిమాలకు ప్రభుత్వ సపోర్ట్ కన్నా ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ మద్దతు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. పెద్ద చెట్టుకు విత్తనం ఎంత ముఖ్యమో, ఇండస్ట్రీకి చిన్న సినిమా కూడా అంతే ముఖ్యమన్నారు. దాన్ని బతికిస్తేనే పరిశ్రమ పచ్చగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ నుంచి దర్శకులు దాసరి నారాయణరావు, రాజమౌళి వరకు అందరూ చిన్న సినిమాలతోనే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారని చదలవాడ గుర్తుచేశారు. ప్రస్తుతం సినిమాలు తీయడానికి చాలామంది ఆసక్తితో వస్తున్నా, వాటిని థియేటర్లలో విడుదల చేయడం కష్టంగా మారిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో చిన్న సినిమాలకు సబ్సిడీలు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి ఒక కమిటీ వేసి, చిన్న నిర్మాతలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని చదలవాడ శ్రీనివాసరావు కోరారు.

## ఎడ్యూకోజ్ అకాడమీ విద్యార్థుల రంజాన్ పాట ఘనంగా విడుదల







ఎడ్యూకోజ్ అకాడమీ విద్యార్థులు ఆలపించిన ప్రత్యేక రంజాన్ పాట నిన్న ఘనంగా విడుదలైంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, తల్లిదండ్రులు అదేవిదంగా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రంజాన్ పాటను పెద్ద తెరపై ప్రదర్శించగా, తమ ప్రదర్శనను పెద్ద స్క్రీన్‌పై చూసిన విద్యార్థులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించేలా నిర్వహించబడింది

ఈ సందర్భంగా ఎడ్యూకోజ్ అకాడమీ డైరెక్టర్ తలసాని కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ సంస్థ సంగీతం, నృత్యం, కళలు అలాగే క్రీడలు వంటి విభిన్న రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రంజాన్ పాట కూడా అలాంటి ప్రయత్నాలలో ఒకటని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రసిద్ధ సంగీత దర్శకుడు రఘు కుంచె, ప్రముఖ నటుడు రచ్చ రవి, బిగ్ బాస్ ఫేమ్ మరియు రంజాన్ పాట హీరోయిన్ ఇనయ సుల్తానా తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించింది. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613